AP 4PG 12 12 2025 FRIDAY qxp_Layout 1 12-12-2025 08:14 AM Page 2

జేసీ ప్రభాకర్ రెడ్డి ఆరోగ్యంపై యాడికి టిడిపి నేతల పరామర్శ

యాడికి, డిసెంబర్ 11(అనంత ప్రభ)

తాడిపత్రి మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ఇటీవల శస్త్రచికిత్స చేయించుకుని తాడపత్రిలోని స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటునారన్న సమాచారం తెలుసుకున్న యాడికి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జెసి ప్రభాకర్ రెడ్డి నాయకుల పరామర్శకు కృతజ్ఞతలు తెలుపుతూ త్వరలోనే పూర్తిగా కోలుకుని ప్రజా సేవలో చురుకుగా పాల్గొంటానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, టిడిపి సీనియర్ నాయకులు గొర్తి రుద్రమ నాయుడు, మెకానిక్ బాబు, కోడూరు నీలకంఠారెడ్డి, రహమ్ తుల్లా, సుధాకర్, కాకర్ల మహేష్, చందన రామాంజనేయులు, మంజు రాయల్ తదితరులు పాల్గొన్నారు

రాయలచెరువు రైల్వేస్టేషన్‌లో ఎక్స్ ప్రెస్ రైళ్ల ఆపివేతకు వినతి

యాడికి, డిసెంబర్ 11(అనంత ప్రభ)

యాడికి మండలం రాయలచెరువు రైల్వే స్టేషన్ వద్ద ఎక్స్ ప్రెస్ రైళ్ల ఆపివేత కల్పించాలని కోరుతూ యాడికి మండల టిడిపి నాయకులు, రాయలచెరువు లయన్స్ క్లబ్ సభ్యులు అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకి గురువారం వినతి పత్రం సమర్పించారు. రాయలచెరువు పరిసర ప్రాంత ప్రజల ప్రయాణ సౌకర్యాల కోసం ఎగ్మోర్, ధర్మవరం ఎక్స్‌ప్రెస్, ముంబై చెన్నై మెయిల్ వంటి ముఖ్య రైళ్లకు స్టాప్ కల్పించాలని కోరుతూ ప్రతినిధి బృందం ఎంపీని కలిసి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య,టిడిపి సీనియర్ నాయకుడు గొర్తి రుద్రమ నాయుడు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ శెట్టి, కోడూరు నీలకంఠ రెడ్డి, తదితర టిడిపి నాయకులు మరియు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

నేడు అటల్ బిహారీ వాజపేయి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం

రాయదుర్గం, డిసెంబర్ 11(అనంత ప్రభ)

నేడు అనంతపురం గుత్తి రోడ్ లో ఉదయం 10:00 గంటలకు దివంగనేత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి గారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,నాయకులు,అనుబంధ, విభాగాల నాయకులు తరలిరావాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు గారు పిలుపునిచ్చారు. గురువారం రాయదుర్గం పార్టీ కార్యాలయంలో 32 వార్డ్ ల ఇంచార్జిలతో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణమూర్తి సమావేశం నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పద్మశాలి రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ పొరాల పురుషోత్తం, బిజెపి నాయకురాలు జింక వసుంధర పట్టణ ప్రధాన కార్యదర్శి అగ్రహారం కిరణ్, మాజీ కౌన్సిలర్లు బిగాల వేణు, గుద్దేటి లోకేష్, బలే శంకర్,బుదూరు తిప్పేస్వామి,పోరాల ధనర్జున అన్ని వార్డుల ఇంచార్జులు , నాయకులు తదితరులు పాల్గొన్నారు

నూతన షాప్ ఓపెనింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం, డిసెంబర్ 11(అనంత ప్రభ)

గురువారం అనంతపురం పట్టణం రాజు రోడ్ నందు కమలనగర్ మండల బిజెపి ముఖ్య నాయకుడు శ్రీ రమేష్ రాథోడ్ గారి నూతన షాప్ ఓపెనింగ్ కార్యక్రమానికి మరియు మహేంద్ర ఎలక్ట్రికల్స్ షాపు ఓపెనింగ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాయదుర్గం మాజీ శాసనసభ్యులు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ కాపు రామచంద్రారెడ్డి గారు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా అధ్యక్షులు శ్రీ కొనకొండ్ల రాజేష్ గారు , స్టేట్ సెల్స్ కన్వీనర్ శ్రీ చిరంజీవి రెడ్డి గారు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ అశోక్ రెడ్డి గారు, కమల నగర్ మండల అధ్యక్షులు శ్రీ చిత్రాల రాజేష్ గారు, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు శివ గారు, మరియు బిజెపి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్, విభాగం,రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా వైఎస్ఆర్సిపి కౌన్సిలర్ రెహనా నియమితులు

మదకశిర, డిసెంబర్ 11 (అనంత ప్రభ)

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నియమితులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు మున్సిపల్ విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా మడకశిర పట్టణానికి చెందిన కౌన్సిలర్ రెహనా నియమితులైన సందర్భంగా నేడు పలారం స్వగృహంలో మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త శ్రీ ఎస్ ఎల్ ఈరలక్కప్పను కలిసి పూలమాల వేసి శాలువాతో సన్మానించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మున్సిపల్ విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రెహనా. ఈ సందర్భంగా రెహనా మాట్లాడుతూ నాపైన నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారికి, జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి ఉష శ్రీ చరణ్ మరియు మడకశిర నియోజకవర్గం సమన్వయకర్త ఈరలక్కప్ప కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ కోసం నిరంతరం కష్టపడుతూ ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజలోకి తీసుకెళ్తూ పార్టీ ప్రతిష్టను పెంచుతానని మడకశిర మున్సిపాలిటీలో పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఏ కష్టం వచ్చినా ధైర్యంగా నిలబడతానని నా పదవికి న్యాయం చేస్తానని, నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడానికి కష్టపడి పనిచేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్సర్ ఖాన్, మున్సిపల్ వింగ్ అధ్యక్షులు అరోన్ భాష, మాజీ కోఆప్షన్ మెంబెర్ ప్రకృదిన్, మైనార్టీ నాయకుడు సనావుల్లా, ఇర్ఫాన్, 12వ వార్డు కౌన్సిలర్ సీనా తదితర వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు

కనుమరుగవుతున్న ఒక గొప్పతరము

యాడికి, డిసెంబర్ 11(అనంత ప్రభ)

మన ఇళ్ల అరుగులపై కబుర్లు చెప్పుకుంటూ చెరువు నీళ్లు తాగి ఆరోగ్యంగా బ్రతికి, 'నేను' కంటే 'మనం'ని ముందుంచిన ఒక అపురూపమైన తరం నేడు ఒక్కొక్కరుగా నిశ్శబ్దంగా వెళ్తోంది. కష్టాలను ధైర్యంగా ఎదుర్కొన్న వారు, విలువలతో జీవించిన వారు, సాంకేతికత లేకున్నా జీవితాన్ని అద్భుతంగా చదివిన వారు. డిగ్రీలు లేకపోయినా జీవితం నేర్పిన పాఠాలన్నీ గుండెల్లో దాచుకుని ప్రపంచాన్ని ఎదుర్కొన్న ఆ తరం మన ముందుండేది ఒక జీవన విజ్ఞాన సంపుటిలా, ఇంటర్నెట్ లేకపోయినా అనుభవమే వారి గురు-ువు, కాలిక్యులేటర్ లేకపోయినా లెక్కల్లో వారి తడబడిపోలేదు. సినిమాలు నలుపు తెలుపులో ఉన్నా సందేశాలు బంగారంలా మెరిసే విధంగా జీవించారు. ఆ తరం విలువలు, ప్రేమ, నిజాయితీ ఇవన్నీ మనకు నేర్పిన జీవనమంత్రాలు. కానీ నేటి తరం యాంత్రిక జీవనంలో పరుగెత్తుతూనే తండ్రులు, తాతలు నడిచిన విలువల బాట నుండి నెమ్మదిగా దూరమవుతోంది. సాంకేతికతలో ముందుకెళు-న్నప్పటికీ మనుష్యత్వంలో వెనక్కి జారిపోతున్నాం. షుగర్, బీపీ, ఒత్తిడి అనే పదాలు తెలియని ఆ తరం, భూమి మీద నడిచి బలం సంపాదించిన తరం, ఉమ్మడి కుటుంబాల్లో ప్రేమతో బంధాలను కాపాడిన తరం, కబుర్లు, ఆప్యాయతలను ఆస్తిగా భావించిన తరం, ఇప్పుడిప్పుడే కథలాగ మారిపోతోంది. వారు మనకు నేర్పింది ప్రకృతితో సహజీవనం

మనం నేర్చుకుంటున్నది యాంత్రిక జీవనం. అలాంటి విలువల తరం వెళ్లిపోతుంటే మనం కోల్పోతున్నది కేవలం మనుషులు కాదు, మన మూలాలు, ఆత్మీయత, నిజాయితీ, సేవ భావం, బాధ్యత వీటన్నింటినీ ఆ తరం మనకు ఉదాహరణగా ఇచ్చారు

2025 జై కిసాన్ ఫౌండేషన్ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం

ఉరవకొండ, డిసెంబర్ 11 (అనంత ప్రభ)

జై కిసాన్ ఫౌండేషన్ 8వ వార్షికోత్సవం మరియు జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా, వ్యవసా-యం మరియు అనుబంధ రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న రైతులు, శాస్త్రవేత్తలు, అగ్రి జర్నలిస్టులు, విస్తరణ అధికారుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వ్యవస్థాపకుడు నాగమల్లి ఓబులేష్ తెలిపారు.

దరఖాస్తు ఫారాలు ఫౌండేషన్ వెబ్‌సైట్ www.jai-kisanfoundation.com నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పూరించిన ఫారాలు, సేవల వివరాలు, పరిశోధనా పత్రాలు జతచేసి డిసెంబర్ 15, 2025 లోపు ఉరవకొండలోని జై కిసాన్ ఫౌండేషన్ కార్యాలయానికి లేదా rajaniobulesh@gmail.com మెయిల్‌కు పంపాలి.

రాయలసీమ జిల్లాల అభ్యర్థులు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు. అవార్డుల కార్యక్రమం డిసెంబర్ 23న ఉదయం 10 గంటలకు అనంతపురం జిల్లా ప్రజా పరిషత్ భవనం వద్ద నిర్వహించబడుతుంది

సంప్రదించవచ్చు: 80747 80746, 91336 47301, 72073 46285

రైతులను మోసగించి రూ.2.65 కోట్లు ఎగ్గొట్టిన వ్యాపారి అరెస్ట్

ఉరవకొండ, డిసెంబర్ 11 (అనంత ప్రభ)

బెలుగుప్ప మండలం రైతులను పెద్ద మొత్తంలో మోసం చేసి రూ.2.65 కోట్లు ఎగ్గొట్టిన వ్యాపారి విక్రమ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. పప్పుశనగ, ధనియాలు సహా పలు పంటలను రైతుల నుండి కొనుగోలు చేసి, చెల్లింపులు చేయకుండా తప్పించుకున్నాడు. నెలల తరబడి డబ్బులు ఇవ్వకపోవడంతో బాధిత రైతులు పోలీసుల వద్ద ఫిర్యాదు చేశారు.

ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన బెలుగుప్ప పోలీసులు వ్యాపారి విక్రమ్‌ను అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరు పరిచారు. రైతుల డబ్బులు తిరిగి పొందేందుకు దర్యాప్తు కొనసాగి-స్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఇలాంటి మోసగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతుల డిమాండ్

పంటలను అమ్మి గృహ అవసరాలు, అప్పులు తీర్చుకోవాల్సిన పరిస్థితుల్లో ఉంటామనీ, ఇలాంటి వ్యాపారస్తులు మోసానికి పాల్పడితే రైతుల జీవితం దెబ్బతింటుందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి మోసాలు పునరావృతం కాకుండా ఉండేందుకు కఠిన శిక్షలు, కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. రైతుల రక్షణకు ప్రభుత్వం, పోలీసులు మరింత కఠినంగా వ్యవహరించాలని స్థానికులు కూడా అభిప్రాయపడ్డారు

ఉరవకొండలో మైనర్ బాలికపై దాడి - ఆరోపణ - కేసు నమోదు

ఉరవకొండ, డిసెంబర్ 11 (అనంత ప్రభ)

ఉరవకొండ పట్టణంలో పదవ వార్డు ప్రాంతంలో నివసిస్తున్న మైనర్ బాలికపై దాడి జరిగిన ఘటన వెలుగులోకి వచ్చింది. బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు, మరో మండలానికి చెందిన యువకుడు ప్రేమ పేరుతో బాలికను మోసగించి పలుమార్లు శారీరకంగా తప్పుదోవ పట్టించినట్లు ఆరోపించారు.

ఫిర్యాదులో, యువకుడు బాలికకు ప్రేమ పేరుతో మాయ మాటలు చెప్పి, పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి, అనేకసార్లు తనతో అవాంఛనీయంగా ప్రవర్తించాడని పేర్కొన్నారు. ఈ సంఘటనల కారణంగా బాలిక గర్భం దాల్చినట్లు ఆరోపణలో ఉంది.

ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్లు తెలిపినారు. మైనర్ కేసు కావడంతో పాక్సో చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నట్లు వెల్లడించారు. పోలీసులు పూర్తి వివరాలు సేకరిస్తూ, బాధితురాలికి కౌన్సెలింగ్, వైద్యపరీక్షలు కూడా నిర్వహిస్తున్నారు.

సిపిఐ శతవార్షికోత్సవ వేడుకలు

శింగనమల, డిసెంబర్ 11(అనంత ప్రభ)

అనంతపురం రూరల్ లో సిపిఐ శతవార్షికోత్సవ వేడుకలు సిపిఐ జాతీయ కార్యదర్శి కే రామకృష్ణ చేతుల మీద గా కీర్తిశేషులు సింగనమల సి కిష్టప్ప భార్య సరస్వతికి మెమెంటో అందజేయడం చేయడం జరిగింది .. సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి లింగమయ్య

విద్యుత్ సర్క్యూట్ - తప్పిన ప్రమాదం



శింగనమల, డిసెంబర్ 11(అనంత ప్రభ)

అనంతపురం జిల్లా, సింగనమల నియోజకవర్గం, మండలంలోని నిధలవాడ గ్రామంలో రైతు శేషారెడ్డి ఇంటిలో గురువారం రాత్రి విద్యుత్ సర్క్యూట్ వల్ల పెద్ద ప్రమాదమే తప్పింది ఇంటిలో అందరూ నిద్రిస్తుండగా ఒక్కసారిగా విద్యుత్తు సర్క్యూట్ కావడంతో పెద్ద వెలుతురు కనిపించడంతో అప్రమత్తమై నిద్రిస్తున్నపిల్లలను బయటకు తీసుకు రావడంతో పెద్ద ప్రమాదం తప్పింది దాదాపుగా 60 వేల వరకు నష్టం వాటిల్లిందని రైతు శేషారెడ్డి వాపోయారు

మధ్యప్రదేశ్ సీఎంని కలిసిన ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్



ధర్మవరం, డిసెంబర్ 11 (అనంత ప్రభ)

ధర్మవరం భారతరత్న, భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పేయి విగ్రహావిష్కరణ కోసం ధర్మవరంకి వచ్చిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల స-ునీత, పరిటాల శ్రీరామ్ కలిశారు. వాజ్ పేయి శత జయంతి ఉ-త్సవాల్లో భాగంగా ధర్మవరం పట్టణంలో విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం మోహన్ యాదవ్ ధర్మవరం వచ్చారు. ఈ సందర్భంగా మోహన్ యాదవ్ ని.. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు మాధవ్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ తో పాటు పలువురు కూటమి నాయకులతో కలిసి హెలిప్యాడ్ వద్ద స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సునీత, శ్రీరామ్ మాట్లాడుతూ వాజ్ పేయి దేశం గర్వించదగ్గ నాయకుడన్నారు. అలాంటి మహానీయుని విగ్రహాన్ని ధర్మవరంలో ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు..

జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు

అనంతపురం, డిసెంబర్ 11 (అనంత ప్రభ)

జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాలతో వాహనాల రద్దీ అధికంగా ఉన్న కూడళ్లలో సంచరించి వాహనాలు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకున్న ట్రాఫిక్ సి.ఐ

అనంతపురం నగరంలో వాహన రద్దీ నియంత్రణ, రోడ్డు భద్రతా ప్రమాణాల పెంపు, మరియు ట్రాఫిక్ క్రమబద్ధీకరణను మరింత బలోపేతం చేయడానికి, ట్రాఫిక్ సి.ఐ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసు విభాగం విస్తృత స్థాయి చర్యలు చేపట్టింది.

జిల్లా కేంద్రంలోని ముఖ్యమైన రహదారులు, వాణిజ్య కేంద్రాలు, విద్యాసంస్థల పరిసరాలు మరియు రద్దీ ప్రాంతాల్లో వాహనాల సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సి.ఐ శ్రీ వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ..,

ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత

మద్యం సేవించి వాహనం నడపడం చేయరాదు

వేగ పరిమితులను ఉల్లంఘించే వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటాం

నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని, సురక్షిత రహదారి ప్రయాణం కోసం ప్రతిఒక్కరూ క్రమశిక్షణ పాటించాలని ఆయన కోరారు